ప్రజాశక్తి
శనివారం 13 డిసెంబర్ 2025
5
కర్నూలు

అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

-కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

అంగన్వాడీలకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని అంగన్‌వాడీలు యూనియన్ నేతలు నిర్మల, లలితలు డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ఎపి అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు, ఎఐటియుసి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దాదాపుగా రెండు గంటలపాటు నిర్వహించిన కలెక్టరేట్ ఆందోళనతో స్పందించారు. అంగన్వాడీల ఆందోళన దగ్గరకు ఐసిడిఎస్ ఎపిడి విచ్చేసి యూనియన్ ప్రతినిధుల నుండి వినతి పత్రాన్ని స్వీకరించారు. ఈ సమస్యలన్నిటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న నాయకులు

కలెక్టరేట్ ఎదుట ధర్నాలో పాల్గొన్న అంగన్వాడీలు, నాయకులు

హామీ ఇచ్చారు. అంతకు ముందు జరిగిన ధర్నాలో పాల్గొన్న అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు పి.నిర్మల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లలిత, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్ రాధాకృష్ణ ఎమ్‌డి.అంజిబాబులు మాట్లా డారు. గత ప్రభుత్వంలో 45 రోజులు సమ్మె చేసిన సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. అంగన్వాడీలు సమ్మెకు దిగితే ప్రతి టెంట్ దగ్గరకు వచ్చి మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీ న్యాయమైన కోరిక లన్నీ పరిష్కారం చేస్తామని కూటమినేతలు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. జీతం పెంచడంలో, యాప్ లన్ని తొలగించి ఒక యాప్ పెట్టడంలో, సుప్రీంకోర్టు డైరెక్షన్‌ను ఫాలో అవ్వడంలో ఘోరంగా వైఫల్యం చెందిందన్నా రు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ఇచ్చిన మాట నెరవేర్చకపోతే మీకూ గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించా రు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, అంగన్వాడీలపై రాజ కీయ వేధింపులు తగ్గించాలన్నారు. జిల్లాలో ఉద్దేశపూర్వకంగా తొలగించిన ఇద్దరు అంగన్వాడీలను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వం బీహార్‌లో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీని ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్లకు సొంత భవనాలను నిర్మించాలని చిన్నచిన్న తప్పులకే టర్మినేషన్ చేయటాన్ని వెనక్కు తీసుకోవాలన్నారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరించక పోతే ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు బాలధర్గమ్మ, ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ, ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్, న్యూ సిటీ అధ్యక్షులు వై.నగేష్, నగర ఉపాధ్యక్షులు రఫీ, నాయకులు మోహన్, రవిచంద్ర, గోపాల్, ఎఐటియుసి నగర కార్యదర్శి చంద్రశేఖర్, నాయకులు అంజి, రమీజాభి, అంగన్వాడి జిల్లా, ప్రాజెక్టు నా యకురాళ్ళు గోవర్ధనమ్మ, ఎబిషా రాణి, వరలక్ష్మి, సూలమ్మ, జ్యోతి, ప్రభావతి, పద్మ, సరోజ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి

21న పల్స్ పోలియో కార్యక్రమం

- జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్షలో కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో ఈనెల 21న నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్‌కు సంబం ధించి జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...ఐదేళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ పోలియో వ్యాక్సిన్ ఇవ్వాలన్నారు. 22, 23వ తేదీల్లో రోజులు ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో పంచాయతీ సెక్రటరీల ద్వారా టామ్‌టామ్ ద్వారా తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిపిఒను ఆదేశించారు. ఎంపిడిఒలు, తహసీల్దార్లు, సచివాలయ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్లు, ఎస్‌జిఒలు, మహిళా సంఘాల సభ్యులు విజయవంతం చేసేలా కృషి చేయాలని ఆదేశించా రు. డిఆర్ఒ వెంకటనారాయణమ్మ, డిఎంహెచ్ఒ డాక్టర్ భాస్కర్, ఇమ్యూనైజేషన్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి, జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ డాక్టర్ జఫ్రుల్లా, జిల్లా మలేరియా ఆఫీసర్ డాక్టర్‌నూకరాజు, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిపిఒ భాస్కర్, డిఇఒ సుధాకర్, డ్వామా పిడి వెంకటరమణయ్య, లయన్స్ క్లబ్ తరపున రాయపాటి శ్రీనివాసరావు , ఐఎంఎ తరపున డాక్టర్ మనోజ్ కుమార్ , మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ బాబు , ఎస్‌టిఆర్ ఆరోగ్య సేవ కోఆర్డినేటర్ డాక్టర్ భాస్కర్ రెడ్డి, రైల్వేహెల్త్ సూపరింటెండెంట్ మణిమాల, ఐసిడిఎస్ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇద్దరు బిఎల్ఒలు సస్పెన్షన్

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

ఓటర్ల జాబితా మ్యాపింగ్‌లో అలసత్వం వహించిన ఇద్దరు బూత్ లెవల్ ఆఫీసర్లను జిల్లా కలెక్టర్ , ఎన్నికల అధికారి డాక్టర్ సిరి శుక్రవారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. 30శాతం కంటే తక్కువగా ఉన్నటువంటి 626 మంది బూతు లెవల్ ఆఫీసర్లకు షో కాజ్ నోటీసులను జారీ చేశారు.

వార్డులను శుభ్రంగా ఉంచాలి : కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో వార్డులన్నిటిని శుభ్రంగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పారిశుధ్య నిర్వహణ ఏజెన్సీలను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రభుత్వ సర్వజన వైద్యశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ల పారిశుధ్య నిర్వహణ అంశంపై అధికారులు, ఏజెన్సీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆస్పత్రుల్లో పారిశుధ్య నిర్వహణపై నెగెటివ్ ఫీడ్ బ్యాక్ ఎక్కువగా వస్తోందన్నారు. పారిశు ధ్యం మెరుగు పరచకపోతే ఏజెన్సీలను మార్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మిగనూరు ఏరియా హాస్పిటల్ లో పారిశుధ్య కార్మికులు ఎఫ్ఆర్ఎస్ అటెండెన్స్ వేయడం లేదని, సంబంధిత ఏజెన్సీకి నోటీస్‌లు జారీ చేయాలని కలెక్టర్ డిసిహెచ్ఎస్‌ను ఆదేశించారు. సిహెచ్‌సిలలో డెలివరీలు ,సర్జరీలు, ఇహెచ్ఆర్‌లో పురోగతి తీసుకొని రావాలన్నారు. సమావేశంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిసిహెచ్ఎస్ జఫ్రుల్లా, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి సింధు సుబ్రమణ్యం, ఏజెన్సీల నిర్వహకులు పాల్గొన్నారు.

నేడు 'రాజ్యాంగం సవాళ్లు - పౌరుల బాధ్యత'పై సెమినార్

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక, అలిండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటలకు టిజివి కళాక్షేత్రంలో 'రాజ్యాంగం సవాళ్లు– పౌరుల బాధ్యత' అంశంలో సెమినార్ నిర్వహిస్తున్నామని, ఈ సెమినార్‌కు ముఖ్య అతిథిగా జై భీమ్ సినిమాకు స్ఫూర్తి దాత మద్రాస్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ కె.చంద్రు హాజరవుతారని, కర్నూలు ప్రజలు, మేధావులు, లాయర్లు, విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని లౌకిక, రాజ్యాంగ పరిరక్షణ వేదిక గౌరవ సలహాదారు డాక్టర్ మన్సూర్ రెహ్మాన్, కన్వీనర్ టి నరసింహ, ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర అధ్యక్షులు కె కుమార్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, ప్రజాహిత వేదిక కన్వీనర్ మురళి, నాయకులు దివాకర్ పిలుపునిచ్చారు. శు క్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రతి భారతీయునికి ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా, రాజ కీయంగా ఎదగడానికి అవకాశం కల్పించిందని, అలాగే పాత సమాజంలో అణచివేత, పీడనకు గురైన వారికి ప్రత్యేక హక్కులు మిగతా వారితో సమానంగా వికసించిడానికి కల్పించందని, ప్రస్తుత పరిస్థితులలో ఆ హక్కులు కాలరాయబడి రాజ్యాం గం ప్రమాదం ఏర్పడిన నేపథ్యంలో జరుగుతున్న ఈ సెమినార్‌ను జయప్రదం చేయాలని కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పని ఎక్కువ.. జీతం తక్కువ...

- నగరాన్ని అందంగా తీర్చిదిద్దడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర కీలకం - విరమణ పొందిన కార్మికుల స్థానంలో వారి పిల్లలకు అవకాశం ఇవ్వాలి

ప్రజాశకి- కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు నగరాన్ని అందంగా తీర్చిదిద్ది ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు. గతంలో వివిధ గ్రూపుల కింద విధులు నిర్వర్తించా రు. కొంతకాలం కాంట్రాక్టు కింద పనిచేశారు. మరికొంత కాలం టిఎల్ఎఫ్ లో కింద పనిచేశారు. ప్రస్తుతం ఆప్కాస్ వర్కర్లుగా విధులను నిర్వర్తిస్తున్నా రు. ఇందులో పర్మినెంట్ 268 మంది, ఆప్కోస్ కింద 665 మంది, వర్కర్లు, సిల్ట్ వర్కర్లు 200 మంది, టాయిలెట్ వర్కర్లు 98 మంది పనిచేస్తున్నారు. వీరికి పిఎఫ్, ఇఎస్ఐలకు పుట్టిన తేదీ చెప్పారు. కెఎంసి వారే ఒకరు కోడ్ పై కార్మికుల కు పిఎఫ్ నంబర్లు ఇచ్చి వారి ఖాతాల్లో జమ చేశారు. పుట్టిన తేదీ పొరపాటున నమోదు చేశారు. తేదీ, నెల లేకుండా సంవత్సరాలు ఆధార్ కార్డులు ఇస్తూ పొరపాటున సమర్పించడం లేదా గ్రూప్‌ల వారు కాంట్రాక్టర్లు, టిఎల్ఎఫ్ వారే పొరపాటున ఇఎస్ఐ డిపార్ట్మెంటుకు కార్మికుల పుట్టిన తేదీలు రికార్డులు చేస్తూ వచ్చింది. పుట్టిన తేదీల్లో ఏమైనా పొరపాటు ఉంటే సరి చేయుటకు అవకాశం కల్పించారు. పాన్ కార్డు ,ఆధార్ కార్డులు ఎందుకు సరైన తేదీ నెల సంవత్సరం పుట్టిన తేదీలను

మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పారిశుధ్య నాయకులు

కనబరిచి డిపార్టుమెంట్ వారికి పంపారు. ప్రభుత్వాలు దేశవ్యాప్తంగా ప్రతి కార్మికునికి ఒక వాన్ నెంబర్ ఇచ్చారు. పారిశుధ్య కార్మికులు మొదటి నుంచి చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారన్నారు. వారు చేస్తున్న పనుల నుంచి ఎన్నో అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 60 సంవత్సరాల సర్వీస్ పూర్తి అయినదని 2025 నవంబర్ 24న 20మంది కార్మికులను పనులకు వద్దని నిలుపుదల చేశారు. ఉన్నపలంగా వీరు చేసే పనిని నిలుపుదల చేస్తే వీరి జీవనం గడపడం చాలా కష్టంగా మారింది. వీరి జీవనోపాధి దృష్ట్యా వారు చేసే పనులకు వీరు సూచించే వారి ఇంటిలో ఒక వ్యక్తి ఉపాధి అవకాశాలు చూపించాలని పదేపదే అధికారులను కోరిన ఏమాత్రం స్పందించక పోవడంతో కార్మికులందరూ కలిసి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. పిఎఫ్, పెన్షన్ స్కీం లలో ఆధార్ కార్డులో ,పాన్ కార్డులో ఒకే డేట్ ఆఫ్ బర్త్ ఉంది. వాటిని పరిగణలోకి తీసుకొని కార్మికుని సర్వీస్‌లో ఆప్కోస్ వారు తీసుకునేలా చర్యలు తీసుకోవాలి. ప్రస్తుతం కనబరిచిన పదవి విరమణ చెందినట్లు సూచిస్తున్న లిస్టులో పై విధానాలతో సర్వీస్ లో ఉన్నట్లు ఉంది. ఆప్కాస్‌లో పనిచేసేసర్వీస్ లో ఉన్న వారందరినీ సర్వీస్ కంటిన్యూ చేసేలా చూడాలని కార్మికులు కోరుతున్నారు. కేవలం రూ.18 వేలు ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగి అని చెబుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి వర్తించడం లేదు. వారి పిల్లలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లేదు. ఆరోగ్య బీమా లేదు. పెన్షన్ సౌకర్యం లేదు. వితంతు పెన్షన్లు లేవు. తక్కువ జీతం ఇచ్చిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అయినా అమలు చేయాలని లేదా పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించి జీతాలు అయినా పెంచాలని డిమాండ్ చేస్తున్నారు.

మా పిల్లలను పనిలోకి తీసుకోవాలి

- ఏసమ్మ, పారిశుధ్య కార్మికురాలు

అరవై ఏళ్ల పూర్తయిందని సెప్టెంబర్ 24న పనిలో నుండి తీసివేశారు. కుటుంబం గడవడం కష్టంగా ఉంది. పిఎఫ్, ఇఎస్ఐ కట్ చేసి రూ.18,000 ఇచ్చేవారు. పని లేకపోవడంతో ఇల్లు గడవడం కష్టంగా ఉంది. మా స్థానంలో మా పిల్లలు తీసుకోవాలని అధికారులను వేడుకుంటున్నా.

రక్తాన్ని ధారపోశాం

- సుంకులమ్మ పారిశుధ్య కార్మికురాలు

కర్నూలు నగరపాలక సంస్థలో గత 25 సంవత్సరాలుగా పనిని నమ్ముకొని తన రక్తాన్ని ధారపోసి నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దడంలో పనిచేశా. పనిచేస్తే తిండి లేకుంటే వస్తువులు అనే విధంగా మా కుటుంబం ఉంది. ఐదు మంది పిల్లలు ఉన్నారు. కుటుంబం గడవడం కష్టంగా ఉంది. మా కుటుంబంలో ఒకరికి ఉద్యోగంలో తీసుకోవాలని కోరుతున్న.

కార్మికులకు పింఛను సౌకర్యం కల్పించాలి

-టిఎన్‌టియుసి అధ్యక్షులు వైవి.రమణ

తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పారిశుధ్య పనులు చేస్తూ అనారోగ్యాల పాలవుతున్న కార్మికులను ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి. పదవి విరమణ అనంతరం పెన్షన్ సౌకర్యం కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలతో పాటు, ఉచిత ఆరోగ్య బీమా వర్తింప చేయాలి.



ఎట్ టెక్ ఎక్స్ అవార్డును అందుకుంటున్న స్కూలు ప్రిన్సిపల్ బాల సునీత

'శ్రీవిద్యాసాయి'కి ఎట్ టెకెక్స్ హైస్కూల్ అవార్డు

ప్రజాశక్తి-మద్దికేర

మండల కేంద్రమైన మద్దికేర శ్రీవిద్యా సాయి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు 'ఎట్ టెక్ ఎక్స్ హైస్కూల్ ఎక్సలెంట్ అవార్డుకు' ఎంపిక చేసింది. స్కూలు ప్రిన్సిపల్ బాల సునీత శుక్రవారం హైదరాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాల మౌలిక వసతులు తదితర అంశాలను గుర్తించి, ఎట్ టెక్ ఎక్స్ ఎక్స్‌లెంట్ అవార్డుకు ఎంపిక చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తమ పాఠశాల యాజమాన్యంపై మరింత బాధ్యత పెరుగుతుందన్నారు. విద్యార్థులను అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా, తమ పాఠశాల యాజమాన్యంకృషి చేస్తుందన్నారు. అవార్డుకు ఎంపికవడం పట్ల, ఉపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెంకటమాధవ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎంపీలకు కృతజ్ఞతలు

-పోరాటం మరింత ఉధృతం చేస్తాం-వాల్మీకి నాయకులు బోయ బలరాం

ప్రజాశక్తి-కోడుమూరు

వాల్మీకి సమాజానికి ఎస్‌టి రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో ధృఢంగా స్వరం వినిపించిన కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరిలకు జాతీయ వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి మండల కార్యదర్శి బలరాం కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాలుగా వాల్మీకులు అనుభవిస్తున్న అన్యాయం, రిజర్వేషన్ కోసం జరుగుతున్న నిరంతర పోరాటాన్ని గుర్తించిన ఎంపీలు దేశ అత్యున్నత వేదిక అయిన పార్లమెంటులో అంశాన్ని లేవనెత్తడం చారిత్రాత్మక పరిణామమని పేర్కొన్నారు. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో వాల్మీకులకు ఎస్‌టి రిజర్వేషన్ అమలులో ఉండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం అప్పటి పాలకుల నిర్ణయాలతో సమాజాన్ని ప్రాంతాలవారీగా విభజించి రిజర్వేషన్ హక్కులను హరించారని బలరాం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిచేయాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉందని, వాల్మీకుల ఆత్మగౌరవాన్ని కాపాడే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీల పోరాటాన్ని వాల్మీకి సమాజం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందని, ఇదే తీరులో అసెంబ్లీలోనూ ఎమ్మెల్యేలు పార్టీలకు అతీతంగా గళమెత్తాలని బలరాం విజ్ఞప్తి చేశారు. పార్లమెంటులో ఎంపీలు వినిపించిన గళానికి బలాన్నిచ్చేందుకు జిల్లా, మండల స్థాయిలో వాల్మీకి సమాజాన్ని సంఘటితం చేస్తూ ఉద్యమాలను మరింత వేగవంతం చేస్తామని ప్రకటించారు.

పదిలో 100శాతం ఉత్తీర్ణత లక్ష్యం

-సంక్షేమ శాఖ అధికారులకు, వసతి గృహ అధికారులకు దిశానిర్దేశం
-జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

పదవతరగతి , ఇంటర్మీడియట్ తరగతుల పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత కొరకు చర్యలు, ప్రేరణ తరగతుల సదస్సుల నిర్వహించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక సంక్షేమ శాఖ అధికారులకు, వసతి గృహ అధికారులకు దిశానిర్దేశం చేశారు. జిల్లా సాంఘిక సంక్షేమ అండ్ సాధికారత అధికారి కార్యాలయంలో శుక్రవారం సాంఘిక సంక్షేమ వసతి గృహాల భద్రతా చర్యలు, నిర్వహణపై సహాయ సాంఘిక సంక్షేమ అధికారాలు , వసతి గహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 10వ తరగతి , ఇంటర్మీడియట్ తరగతుల పరీక్ష ఫలితాలలో వందశాతం ఉత్తీర్ణత కొరకు చర్యలు, ప్రేరణ తరగతుల సదస్సుల నిర్వహణ, సురక్షితంగా, విద్యార్థుల రక్షణ, భద్రత అవసరమన్నారు. పౌష్టికాహారం, గదుల పరిశుభ్రత, విద్యార్థుల విద్యా మెరుగుదల, పరిసరాల పరిశుభ్రత ప్రమాణాలు, సీజనల్ వ్యాధుల నివారణ కోసం తగు చర్యలు, విద్యార్థుల తల్లితండ్రుల సమావేశాలలో బాల్య వివాహాల నివారణ పై అవగాహన కల్పించడం వంటి అంశాలపై పలు సూచనలు చేశారు. సహాయ సాంఘిక సంక్షేమ అధికారాలు , వసతి గృహ సంక్షేమ అధికారులు , నాల్గవ తరగతి శ్రేణి ఉద్యోగులు వారికి కేటాయించిన వసతి గృహాల వద్ద స్థానికంగా నివాసం ఉండాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పిస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మాట్లాడుతున్న జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక

-సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ పి విశ్వనాథ్

తుంగభద్ర నీటి నిలిపివేతపై ప్రత్యామ్నాయ చర్యలు

-లీకేజీల నియంత్రణపై ప్రత్యేక చర్యలు
-నీటి సరఫరాకు అంతరాయం లేకుండా కార్యాచరణ -కమిషనర్ పి విశ్వనాథ్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

వచ్చే ఏడాది జనవరి 10 తర్వాత తుంగభద్ర నది ద్వారా అందే నీటి పారుదల నిలిపివేయనున్న నేపథ్యంలో నగర ప్రజలకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు వెంటనే తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగరపాలక సమావేశ భవనంలో ఇంజనీరింగ్ విభాగం, అమెనిటీస్ విభాగం, తాగునీటి విభాగ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ.. తుంగభద్ర నీటి నిలిపివేత అనంతరం వేసవి కాలంలో నగరానికి అవసరమైన నీటి సరఫరా నిరాటంకంగా కొనసాగించేందుకు ట్యాంకుల శుభ్రపరిచే పనులు, ప్రత్యామ్నాయ బోర్లు, మోటారుల మరమ్మతులు, పవర్ బోర్ల వినియోగం, ట్యాంకర్ సప్లయ్ వంటి చర్యలను ముందస్తుగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ప్రాంతంలో లీకేజీలను పూర్తిగా నియంత్రించి, పైపులైన్ మరమ్మతులను రోజువారీగా పర్యవేక్షించాలన్నారు. డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఇంచార్జీ ఎస్ఇ శేషసాయి, ఎంఇ మనోహర్ రెడ్డి, ఎఇలు, ట్యాబ్ ఇంస్పెక్టర్లు, ఫిట్టర్లు పాల్గొన్నారు.

చెరువులోకి చేపపిల్లలను వదిలిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్ : జలాశయం పరిసర ప్రాంతాల్లో చేపల ఉత్పత్తి పెంపు, మత్స్యకారుల ఆదాయాభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని మత్స్యకార శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కర్నూలు మండలం సుంకేసుల గ్రామంలో చేప పిల్లల విడుదల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కోడుమూరు ఎమ్మెల్యే బి.దస్తగిరికి ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దస్తగిరికి జిల్లా మత్స్యశాఖ అధికారులు, స్థానిక టిడిపి నాయకులు, మత్స్యకార సోదరులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన మత్స్య సంపద అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా జలాశయాలలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందన్నారు. చెరువులో వదిలిన చేప పిల్లల పెరుగుదల వేగవంతం అవుతుందన్నారు. దీంతో మత్స్యకారులకు ఆర్థిక లాభాలు పెరుగుతాయని అన్నారు. ప్రజల సంక్షేమమే తమ ప్రాథమిక లక్ష్యమని, మత్స్యకారుల జీవనోపాధి బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మత్స్యకార సోదరులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ వివి రంగనాథ్ బాబు, గ్రామ సర్పంచి గిడ్డమ్మ, డైరెక్టర్లు, కూటమి నాయకులు, మత్స్యకారులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చెరువులోకి చేపపిల్లలను వదలుతున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

'మెడికవర్' పత్యేక కార్డియాక్ వింటర్ ప్యాకేజీ ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

చలి కాలంలో గుండె జబ్బుల ప్రమాదం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, ప్రజలకు అందుబాటులో ఉండే ధరల్లో గుండె సంబంధిత పరీక్షలు అందించేందుకు మెడికవర్ హాస్పిటల్స్, కర్నూలు ప్రత్యేకంగా కార్డియాక్ వింటర్ ప్యాకేజీను ప్రారంభించింది. ఈ కార్డియాక్ వింటర్ ప్యాకేజీను కర్నూలు జిల్లా ఎస్‌పి విక్రాంత్‌పాటిల్ ఆవిష్కరించారు. గురువారం ఎస్‌పి విక్రాంత్ పాటిల్ పుట్టిన రోజు అవ్వడంతో ఆయనకు ఫ్లవర్ బొకేతో ఇచ్చి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎస్‌పి మాట్లాడుతూ, మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు జిల్లా పోలీసు శాఖ కోసం ఆరోగ్య భద్రత ద్వారా ఎంతో బాధ్యతతో, నిబద్ధతతో ఆరోగ్య సేవలను అందిస్తోందన్నారు. పోలీస్ సిబ్బందికి, వారి కుటుంబాలకు అత్యవసర సమయంలో అందించే వైద్య సేవలు విశేషంగా ఉన్నాయని పేర్కొన్నారు. చలి కాలంలో హార్ట్ ఎటాక్స్ ప్రమాదం పెరుగుతుందని, ప్రతి ఒక్కరూ నిరంతర హార్ట్ చెకప్‌లు తప్పనిసరిగా చేయించుకోవాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్ క్లస్టర్ హెడ్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ సాధారణంగా రూ. 2800 విలువ చేసే ఈ హార్ట్ ప్యాకేజ్‌ను, చలి కాల ప్రత్యేక ఆఫర్‌గా కేవలం రూ.499కే అందిస్తున్నారు. ఇసిజి, 2డిఎకో, కార్డియాలజిస్ట్ కన్సల్టేషన్ వంటి సేవలు ఇందులో ఉన్నాయన్నారు. ఈ ప్యాకేజ్ ద్వారా ప్రజలు తమ గుండె ఆరోగ్యంపై ముందుగానే జాగ్రత్తలు తీసుకోవచ్చు ని తెలిపారు. మెడికవర్ హాస్పిటల్స్ కర్నూలు మార్కెటింగ్ హెడ్ ఖాదర్ బాషా పాల్గొన్నారు. మెడికవర్ హాస్పిటల్స్ వైద్యుల బృందం చలి కాలంలో గుండె సమస్యలు పెరగవచ్చని, ముఖ్యంగా హార్ట్ అటాక్ రిస్క్ ఎక్కువగా ఉంటుందని ప్ర

అధ్యక్ష పదవి ఎవరికి..?

- సొసైటీ అధ్యక్ష పదవికి ముగ్గురు ప్రయత్నాలు

ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ సహకార సొసైటీ కార్యాలయం

జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లోని మండలాల సహకార సొసైటీ అధ్యక్ష పదవులను టిడిపి అధిష్టానం నామినేటెడ్ కింద భర్తీ చేసింది. దేవనకొండ సహకార సొసైటీ అధ్యక్ష పదవి మాత్రం నేటికీ భర్తీకి నోచుకోలేదు. గతంలో టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీగా వీరభద్ర గౌడ్ ఉన్న సమయంలో టిడిపి నాయకుడు ఈదుల దేవరబండ సుభాన్, పల్లెదొడ్డి టిడిపి నాయకుడు రాజశేఖర్ గౌడ్ అధ్యక్ష పదవికి పోటీ పడ్డారు. టిడిపి ఇన్‌ఛార్జీగా వైకుంఠం జ్యోతికి రావడంతో ఆ అధ్యక్ష పదవి పల్లెదొడ్డి రాజశేఖర్ గౌడ్‌కు దాదాపు ఖరారయినట్లు ప్రచారం సాగింది. పి.కోటకొండ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కురువ రామలింగడు టిడిపి రాష్ట్ర నాయకుల సహకారంతో అధ్యక్ష పదవికి పావులు కదిపారు. టిడిపి అధిష్టానం దేవనకొండ సహకార సొసైటీ అధ్యక్ష పదవి ఎంపికను పెండింగ్‌లో పెట్టింది. అధ్యక్ష పదవి ఎవరిని వరించెను అనే సందేహాలు కనిపిస్తున్నాయి. రేసులో ఉన్న ముగ్గురు ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. ఈ అధ్యక్ష పదవి ఎంపికపై టిడిపి అధిష్టానం త్వరగా నిర్ణయం తీసుకోవాలని టిడిపిలోని మేధావి వర్గాలు, నాయకులు, కార్యకర్తలు కోరుతున్నారు.

టిడిపి అభివృద్ధికి కృషి

- వైకుంఠం దంపతులను కలిసిన ఏరూరు మీనాక్షి నాయుడు

ప్రజాశక్తి - చిప్పగిరి

వైకుంఠం జ్యోతి దంపతులను సన్మానిస్తున్న మీనాక్షి నాయుడు

నియోజకవర్గంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, జిల్లా జడ్పిటిల సంఘం మాజీ అధ్యక్షులు ఏరూరు మీనాక్షి నాయుడు తెలిపారు. శుక్రవారం మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు హరి, మిరపకాయల చంద్ర ఆలూరులో టిడిపి ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి, శివ ప్రసాద్‌ను కలిసి శాలువా, పూలమాల వేసి సన్మానించారు. నియోజకవర్గంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి జెండా ఎగురవేస్తామన్నారు. ఆలూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్లు వెంకటేష్, ఆలూరు కాలువ నీటి సంఘం డిసి ప్రెసిడెంట్ నగరడోన కిష్టప్ప, చిప్పగిరి సొసైటీ ఛైర్మన్ కొండ రామాంజనేయులు, టిడిపి మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, రామదుర్గం తిమ్మయ్య, దిగ్గయ్య, మార్కండేయ స్వామి పాల్గొన్నారు.

కబ్జా జరుగుతుంటే నిద్రపోతున్నారా..?

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

కబ్జా స్థలాన్ని చూపుతున్న కృష్ణమ్మ

బహిరంగంగా కబ్జాలు జరుగుతున్నా అరికట్టాల్సిన అధికారులు నిద్ర పోతున్నారా అంటూ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ మండిపడ్డారు. ఆదోని శివారులోని భరత్ నగర్ సమీపంలో కబ్జాకు గురైన స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పాత బైపాస్ విమల రెసిడెన్సి పక్కన ఉన్న సర్వే నెంబర్ 474లో వంక స్థలంలో మట్టిని, రాళ్లను నిల్వ చేసి కబ్జాకు తెర లేపారని అన్నారు. కబ్జాదారులు ఎంతటి వారైనా వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాత బైపాస్ వంకపై కబ్జాకు పాల్పడినా అధికారులు మాత్రం మౌనం వహించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. ఇంత పెద్ద కబ్జా జరుగుతుంటే ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. కబ్జాను తక్షణమే తొలగించాలని, మొత్తం భూమిని సర్వే చేసి సరిహద్దులు స్పష్టం చేయాలని తెలిపారు. కబ్జాకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. అక్రమాలకు సహకరించిన అధికారులపై కూడా విచారణ చేపట్టాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో 'కస్తూరిబా' ప్రతిభ

ప్రజాశక్తి - దేవనకొండ

కస్తూర్బా గాంధీ పాఠశాల విద్యార్థినులు రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ సునీత తెలిపారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాజమండ్రిలో 8, 9వ తేదీల్లో ఉషు ఖేలో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో దేవనకొండ మండలం కస్తూర్బా గాంధీ విద్యార్థులు ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయి పోటీల్లో హెచ్.స్వప్న, ఎస్.వైష్ణవి బంగారు పతకం సాధించారని తెలిపారు. వి.మల్లేశ్వరి, కె.అఖిల సిల్వర్ పతకాలను సాధించారని చెప్పారు. ఎం.గాయత్రి, వి.మహాలక్ష్మి వెండి పతకాలు సాధించారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్, పిఇటి లీలావతి, ఉపాధ్యాయులు అభినందించారు.

చదువుల తల్లికి ఎన్ని కష్టాలు..!

- అధ్వానంగా రవాణా సౌకర్యాలు - పాఠశాలకు వెళ్లేందుకు తప్పని ఇక్కట్లు..!

ప్రజాశక్తి - కౌతాళం

అక్షరాస్యత పెరగాలంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులు బాగా చదువుకోవాలి. విద్యార్థులు బాగా చదువుకోవాలంటే సౌకర్యాలు బాగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధి కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నాయి. అయినా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు..!

అక్షరాస్యతలో అత్యంత వెనుకబడిన మండలాల్లో ఒకటైన కౌతాళంలో విద్యార్థులకు రవాణా సౌకర్యాలు అధ్వానంగా ఉన్నాయి. చదువుకోవాలంటే కాలినడకకు స్వాగతం పలకాల్సిందే..! అనేక గ్రామాల నుంచి ఉన్నత పాఠశాలలకు చేరుకోవాలంటే విద్యార్థులు పడుతున్న కష్టాలు వర్ణణాతీతం. మండలంలో 58 ప్రభుత్వ పాఠశాలలు, 17 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. సుమారు 15 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఈ 17 ఉన్నత పాఠశాలలకు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులు బస్సులు సౌకర్యాలు లేక కాలినడకతో

నడుచుకుంటూ పాఠశాలకు వెళ్తున్న విద్యార్థినులు

బాపురం ఉన్నత పాఠశాలకు దమ్ములదిన్నె, అగసలదిన్నె గ్రామాల నుంచి సుమారు 60 మంది విద్యార్థులు కాలినడకన చేరుకుంటున్నారు. కాత్రికి ఉన్నత పాఠశాలకు లింగాలదిన్నె గ్రామం నుంచి 50 మంది విద్యార్థులు కాలిబాటతో చేరుకోవాల్సిందే.. హాల్వి ఉన్నత పాఠశాలకు మురళి, గుడికంబాలి, వల్లూరు, గోతులదొడ్డి గ్రామాల నుంచి చేరుకుంటున్నారు. మల్లన్నహట్టి ఉన్నత పాఠశాలకు వచ్చే తిప్పాలదొడ్డి, కరణి, చిరుతపల్లి విద్యార్థులకు ఇవే కష్టాలు. ఎరిగేరి ఉన్నత పాఠశాలకు తోవి గ్రామ విద్యార్థులు ఇలాగే ఇబ్బందులు పడుతున్నారు. కౌతాళం ఉన్నత పాఠశాలకు వచ్చే దమ్ములదిన్నె, బంటకుంట, సులేకేరి గ్రామ విద్యార్థులు ప్రయివేట్ ఆటోల ద్వారా వ్యయ ప్రయాసాలతో చేరుకోవాల్సిన దుస్థితి ఉంది. వీటిలో కొన్ని ప్రాంతాలకు గతంలో బస్సు సౌకర్యాలు బాగా ఉండేవి. ప్రస్తుతం కొన్ని బస్సులు రద్దు కావడం, మరికొన్ని సమయపాలన లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాలికల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారు. కొంతమంది విద్యార్థులు పాఠశాలలకు దూరమయ్యే పరిస్థితులు కనబడుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి విద్యార్థులకు పాఠశాలల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలి

- శ్రీకాంత్, అగసలదిన్నె గ్రామం

విద్యార్థుల కోసం పాఠశాల సమయంలో ఆర్‌టిసి వారు బస్సు సౌకర్యం కల్పించాలి. హచ్చోలి బస్సు పునరుద్ధరించి, కౌతాళం, బాపురం, నదిచాగి మార్గంలో మరొక బస్సును కేటాయిస్తే విద్యార్థులకు గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుంది.

బస్సు తొందరగా వెళ్లిపోతుంది

- అశ్విని, విద్యార్థిని, లింగాలదిన్నె గ్రామం

ఉదయం ఉన్న ఒకే ఒక బస్సు తొందరగా వెళ్లిపోవడంతో కాత్రికి ఉన్నత పాఠశాలకు నడిచి వెళ్తున్నాం. 8 గంటల్లోపే బస్సు వెళ్లిపోవడంతో చాలామంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

భయంభయంతో వెళ్తున్నాం

- శ్వేత, విద్యార్థి

పాఠశాలకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో భయం భయంతో నడిచి వెళ్లాల్సిన పరిస్థితి ఉందని 9వ తరగతి చదువుతున్న శ్వేత అనే విద్యార్థి పేర్కొన్నారు. వర్షాకాలంలో ఇలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నామని బాధను వ్యక్తం చేశారు.

టెట్ నుంచి మినహాయించాలి

- యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు దావీదు

ప్రజాశక్తి - ఆదోని

సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.దావీద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ హైస్కూల్‌లో యుటిఎఫ్ ఆదోని రూరల్ మండల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దావీదు మాట్లాడారు. ఐదేళ్ల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే రెండేళ్లలో పోస్టుకు సంబంధించిన అర్హత పరీక్ష టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని, లేదా ఉద్యోగం నుంచి రిటైర్ కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. ఐదేళ్లలోపు సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు మినహాయింపు ఇస్తూనే కావాలంటే టెట్ పాస్ కావాలంటూ తీర్పులో పేర్కొందన్నారు. కొన్ని రాష్ట్రాలకు సంబంధించిన మదరసాలు, సంస్థల్లో ఉపాధ్యాయుల నియామకాలపై చెలరేగిన వివాదం సందర్భంగా ఈ తీర్పు వెలువరించిందని తెలిపారు. జిల్లా కార్యదర్శి టి.గాదిలింగప్ప మాట్లాడుతూ... రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఉపాధ్యాయులు భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని, ఉపాధ్యాయులకు న్యాయం

ఆదోనిలో మాట్లాడుతున్న యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు దావీదు

జరగాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. అనంతరం యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా ఎల్‌కె.బసప్ప, అధ్యక్షులుగా హెచ్‌బిడి.సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.లింగన్న, ఆర్థిక కార్యదర్శిగా జి.నాగేంద్రుడు, సహాధ్యక్షులుగా రేణుకా బాయి, వై.ఉరుకుందయ్య, మండల ఆఫీస్ బేరర్లుగా చెన్నయ్య, రమేష్, ఈరన్న, పొంపపతి, రంగనాథ్, హుస్సేని, హుస్సేన్ బాషా, స్వరూప, సందీప్, తిరుమల రావు, భాగ్యలక్ష్మి, నారాయణమ్మ, కల్యాణి, జిల్లా కౌన్సిలర్లగా రుద్రముని, నర్సయ్య గౌడ్, పెద్దయ్య, నారాయణ, జనార్ధన్, రామాంజనేయులు, శ్రీదేవి, నాగలక్ష్మి, రాముడు, కృష్ణుడు, మొహిద్దీన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆడిట్ కన్వీనర్‌గా మల్లయ్య, అకాడమిక్ కన్వీనర్‌గా భోజరాజు, సాంస్కృతిక కన్వీనర్‌గా ఆవుల బసప్ప, మహిళా విభాగం కన్వీనర్‌గా అరుణజ్యోతిని ఎన్నుకున్నారు. యుటిఎఫ్ నాయకులు పాపయ్య, కృష్ణమూర్తి, శ్రీనివాసులు, పెద్దయ్య, రుద్రముని, కృష్ణుడు, వై.రామాంజనేయులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్ష, కార్యదర్శులుగా అక్బర్, కేశన్న

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్లలో ప్రతిజ్ఞ చేస్తున్న నూతన కమిటీ సభ్యులు

జి.బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గోనెగండ్ల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎల్‌పి)లో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఐదేళ్ల తర్వాత ఉద్యోగ విరమణ పొందే ఉపాధ్యాయులందరూ సర్వీసులో కొనసాగాలంటే రెండేళ్లలో పోస్టుకు సంబంధించిన టెట్ తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాలని లేదా ఉద్యోగం నుంచి రిటైర్ కావాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల కమిటీని ఎన్నికల అధికారి తిమ్మన్న ఆధ్వర్యంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా లింగన్న, అధ్యక్షులుగా ఎన్.అక్బర్, సహాధ్యక్షులుగా స్వర్ణమంజుల, లక్ష్మికాంత్, ప్రధాన కార్యదర్శిగా పి.కేశన్న, ఆర్థిక కార్యదర్శిగా ఈశ్వర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా నాగరాజు, మండల కార్యదర్శులుగా 10 మందిని, జిల్లా కౌన్సిలర్లుగా ఎస్.నరసింహులు, వేణు గోపాల్, కాశయ్య, వీరేష్, సుజాత, ఫర్వీన్‌ను ఎన్నుకున్నారు.

ఎన్.అక్బర్

కేశన్న

విధుల్లో చేరిన కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

మున్సిపల్ కమిషనర్ కృష్ణ శుక్రవారం విధుల్లో చేరారు. నెలరోజుల పాటు ఆయన వ్యక్తిగత సెలవుపై వెళ్లారు. పరిపాలన సౌలభ్యం కోసం ఆయన స్థానంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ నాసిర్ హుస్సేన్ బాధ్యతలు నిర్వర్తించారు. సెలవులు ముగియడంతో కమిషనర్ కృష్ణ విధుల్లో చేరారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నకిలీ విత్తనాలతో మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ

ప్రజాశక్తి- గోనెగండ్ల

నకిలీ కావేరి మొక్కజొన్న విత్తనాలతో రైతులను మోసం చేసిన వారిపై తగిన చర్యలు చేపట్టాలని సిపిఐ నాయకులు మద్దిలేటి నాయుడు కోరారు. శుక్రవారం గోనెగండ్ల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ పి.రాజేశ్వరికి వినతిపత్రం అందజేశారు. లింగన్న, బొబ్బిలి నరసన్న పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన గ్రామాలెక్కడ..?

- పారిశుధ్య లోపంతో ప్రబలుతున్న జ్వరాలు
- ఆరు డెంగీ కేసులు నమోదు

ప్రజాశక్తి - నందవరం

ఆరోగ్యవంతమైన గ్రామాలు ఎక్కడా కనిపించడం లేదు. పారిశుధ్య లోపంతో గ్రామాలు దుర్భరంగా ఉన్నాయి. పారిశుధ్యాన్ని నివారించడంలో అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి గ్రామాన్నీ ఆరోగ్యవంతమైన, ఆహ్లాదకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతామంటూ ప్రతి నెలా అధికారులు, నాయకులు స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమం మాటలకే పరిమితమవుతోంది. గ్రామాలను శుభ్రం చేసేందుకు తగిన విధంగా అంబాసిడర్లను నియమించడంలో అధికారులు విఫలమయ్యారు. 12 వేల జనాభా కలిగిన నందవరం గ్రామానికి కనీసం 20 మంది అంబాసిడర్లు కావాలి. కానీ ఐదుగురు మాత్రమే ఉన్నారు. వారు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరంతరం కష్టపడుతున్నా వారి సేవలు గ్రామానికి సరిపోక రెండు రోజుల్లోనే గ్రామం చెత్తాచెదారం మయమవుతోంది. మండలంలోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజారోగ్య పరిరక్షణలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. పారిశుధ్య లోపం, తాగునీరందించే విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. చాలా ప్రాంతాల్లో కలుషితమైన నీరు వస్తోంది. తాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. కలుషితమైన వాతావరణం, కలుషితమైన నీరు తాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. మండలంలో డెంగీ జ్వరం పంజా విసురుతోంది. మండలంలో ఆరు డెంగీ కేసులు నమోదయినట్లు వైద్య అధికారులు తెలిపారు. కైరవాడి 1, చిన్నకొత్తిలి 4, కనకవీడు గ్రామంలో ఒకరు డెంగీ బారిన పడ్డారు. డెంగీ జ్వరం ప్రబలిన గ్రామాల్లో గత రెండు రోజులుగా వైద్య బృందం పర్యటించారు. జ్వరపీడితుల ఇళ్లను పరిశీలించి శానిటైజింగ్ చేయించారు. అనంతరం మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా నీటిని ఎక్కువ రోజులు నిల్వ ఉంచుకోరాదని తెలిపారు. ఇల్లు, పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- డాక్టర్ శ్రీలేఖ

జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా ఆస్పత్రిని సందర్శించాలి. కాచి చల్లార్చిన నీటిని తాగాలి. పౌష్టికాహారం తీసుకోవాలి.

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE, NANDYAL
O.S. No:1080/2023
ఐశ్వర్య కాటన్ మిల్స్, నంద్యాల Rep.,
బై ఇట్స్ మేనేజింగ్ పార్టనర్ బొగ్గారాపు నాగరాజు.
...Plaintiff
V/S
తాళ్లూరి రవి తేజ. ...Defendant
SUIT SUMMONS TO DEFENDANT
తాళ్లూరి రవి తేజ, S/o. రంగా స్వామి,
H.No.87-516-1A, శ్రీనగర్ కాలనీ,
కర్నూలు టౌన్ & డిస్ట్రిక్ట్
Take notice that the plaintiff's firm has filed the above suit against you for recovery of amount of Rs.7,69,500/- due under account, and the said case posted on 08-01-2026 for making your appearance. In case of default in appearing on 08-01-2026 at 10-30 A.M. before the above court, the suit will be deciding experty.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 08-01-2026
ఇట్లు
M. Siva Sankara Reddy,
Advocate, Nandyal

IN THE COURT OF ADDL SENIOR CIVIL JUDGE :KURNOOL
I.A No.135 /2024 in O.S. NO. 16 /2024
D.Shahid @Shahida & 7 others.
...Petitioners/Plaintiffs
-Vs-
Dauzai Shamshad @ Shamshad & 5 others.
...Respondents/Defendants
NOTICE TO RESPONDENT NO.5
R5. D.Naseem D/o Late D.Basheerulla Khan, R/o H.No. 80/130-4, Abbas Nagar, Near MRO Office, Kurnool City and Dist.
పై దావాలో అర్జిదారులు/వాదులు తమకు రావాల్సిన వాటాల కోసం పై కోర్టులో రెస్పాండెంట్లు/ ప్రతివాదుల పైన దావాలో కనబరిచిన షెడ్యూలు అస్తిపైన ఇంటరిమ్ ఇన్‌జంక్షన్ ఇవ్వమని కోరుతూ అర్జీదాఖలు చేసినారు. ఇందులో 5 ప రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు నుండి పలుమార్లు నోటీసులు పంపినను మీకు చేరనందున, పై కోర్టు వారు ఈ పత్రిక ద్వారా మీకు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున 5వ రెస్పాండెంటు అయిన మీకు ఏమైనా ఆక్షేపణ ఉన్న యెడల వాయిదా తేది 22-12-2025 ఉదయం 10.30 గంటలకు మీరుకాని మీ తరపున న్యాయవాది ద్వారా గాని పై కోర్టులో హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకొనవలయును. లేని యెడల సదరు అర్జీ నీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 22-12-2025
T. Chandra Sekhar,
Advocate for Petitioners
Kurnool.

వెనుకబడిన ఆదోనిని జిల్లాగా ప్రకటించాలి

దీక్షకు మద్దతు తెలుపుతున్న విరుపాక్షి

- ఎమ్మెల్యే విరుపాక్షి

ప్రజాశక్తి-ఆలూరు

రాయలసీమలోని అత్యంత వెనుకబడిన ఆదోని ప్రాంతం అభివృద్ధి చెందాలంటే జిల్లాగా ప్రకటించాలని ఆలూరు ఎమ్మెల్యే బి.విరుపాక్షి కోరారు. శుక్రవారం ఆలూరులోని పాత బస్టాండ్‌లో జెఎసి ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. జిల్లాలో వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలోని ఆదోని, ఆలూరు, పత్తికొండ, మంత్రాలయం, ఎమ్మిగనూరు నియోజకవర్గాల్లో నిత్యం రైతులు, కూలీలు, యువతకు ఉపాధి లేక వలస బాట పడుతున్నారని తెలిపారు. ప్రజలకు ఉపాధి కల్పించాలంటే ఆదోని జిల్లా సాధనతోనే సాధ్యమని చెప్పారు. తాగు, సాగు నీటి కోసం రిజర్వాయర్లు పూర్తవుతాయని, పరిశ్రమలు ఏర్పడతాయని తెలిపారు. ఆదోని జిల్లాగా ప్రకటించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని జగన్మోహన్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. జెఎసి నాయకులు భూపేష్, కత్తి రామాంజినేయులు, గూళ్యం ఎల్లప్ప, చంద్రకాంత్, ఎస్‌కె.గిరి, కొట్టాల రాజు ఉన్నారు.

ఆదోని జిల్లా ప్రకటించే వరకు ఉద్యమం

ప్రజాశక్తి - మంత్రాలయం

ఆదోనిని జిల్లాగా ప్రకటించే వరకు ఉద్యమం ఆగదని ఆదోని జిల్లా సాధన సమితి జెఎసి కన్వీనర్ రామతీర్థం అమరేష్, ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. స్థానిక రాఘవేంద్ర సర్కిల్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. జిల్లా పశ్చిమ ప్రాంతం పలసల నివారణ, ప్రాజెక్టుల నిర్మాణం, విద్య, ఉపాధి అవకాశాలు, మెరుగైన వైద్యం, నాణ్యమైన రోడ్ల నిర్మాణం ప్రజలకు అందుబాటులో ఉండాలంటే జిల్లా ప్రకటనతోనే సాధ్యమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. మొదటి రోజు సుంకేశ్వరి గ్రామస్తులు స్వామినాథం, బాల స్వాముల ఆధ్వర్యంలో 20 మంది దీక్ష చేపట్టారు. వారికి మద్దతుగా మంత్రాలయం దళిత సంఘ నాయకులు కయ్యాను, సుందర్‌రాజు, ఏబు, నెపోలియన్, రాయలసీమ సాగునీటి సాధన సమితి వేదిక అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి, వైఎన్.రెడ్డి, పట్నం రాముడు, సుధాకర్, బీఎస్పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంచాల లక్ష్మీనారాయణ, శేషాద్రి, విహెచ్‌పిఎస్ అధ్యక్షులు ఆర్.సత్యనారాయణ రెడ్డి, ఎపిసిఎల్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కె.గణేష్, బీసీ నాయకులు బతకన్న, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి నరసప్ప, ఆదోని జెఎసి నాయకులు గణేష్, నవ్యాంధ్ర ఎంఆర్‌పిఎస్ నాయకులు సుమాల చార్లెస్, ఎంఆర్‌పిఎస్ నాయకులు భీమన్న, బేడ, బుడగ జంగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రాక్షల దస్తగిరి, బోయ రవికుమార్, బీసీ సంఘం నాయకులు దేవేంద్ర, బోయ విజేయుడు, ఆటో యూనియన్ నాయకులు రాజు, బిఎస్ఎస్ నాయకులు ప్రసన్న, వైసిపి విద్యార్థి సంఘం నాయకులు మహబూబ్, మాల మహానాడు నాయకులు గడ్డం హుసేని

మంత్రాలయం : దీక్షల్లో మాట్లాడుతున్న నాయకులు

మద్దతు తెలిపారు. నాయకులు ప్రభుదాసు, కుమార్ రాజు, రాజేష్, లోకేష్, దేవా, చిన్న బాలస్వామి, ఆదామ్, కుమార స్వామి, నరసింహ స్వామి, వీర ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

ఆదోని జిల్లా నినాదం వినపడడం లేదా..?

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఆదోని జిల్లా నినాదం నాయకులకు వినపడడం లేదా అంటూ నాయకులు ప్రశ్నించారు. పట్టణంలో ఆదోని జిల్లా సాధన జెఎసి, విద్యార్థి, యువజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరవధికంగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షకు మద్దతుగా రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామి రెడ్డి పాల్గొని నిరసనను ప్రారంభించారు. ఆదోని జిల్లా సాధన జెఎసి నాయకులు శేఖర్, ఉదయ్, ఖాజా, కృష్ణ, అఫ్రిది, రఘు, నాయకులు నిరసనకు కూర్చున్నారు. ఈ సందర్భంగా దశరథ రామిరెడ్డి మాట్లాడారు. ఆదోనిని జిల్లాగా ప్రకటించడానికి అన్ని అర్హతలూ ఉన్నాయని తెలిపారు. ఆదోని జిల్లా ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కార్యచరణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, మండల కార్యదర్శి రాజీవ్, నాయకులు సోమిరెడ్డి, బిజెపి నాయకులు గురురాజ్ దేశాయ్, బిజెపి జిల్లా కార్యదర్శి దయాసాగర్, నాయకులు లలిత్ జైన్, ఎంఇఫ్ జిల్లా నాయకులు తిమ్మరాజు, ఆర్‌విపిఎస్ నాయకులు నల్లరెడ్డి, లక్కీ ఫ్రూట్స్ అధినేత అశోక్, సీను మద్దతు ప్రకటించారు. గౌరవాధ్యక్షులు గణేష్, బతుకమ్మ, సత్యనారాయణ రెడ్డి, బతుకన్న, పీరుభాష, ఉరుకుందు, వీరేష్ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మాట్లాడుతున్న అధికారులు

అధిక దిగుబడులకు కృషి చేయాలి

**- కెవికె శాస్త్రవేత్త రాఘవేంద్

పేరుకే కర్నూలులో ఉన్నాం..!

- గ్రామీణ ప్రాంతం కంటే హీనంగా జీవనం -ఇండ్ల ఎదుటే మురుగు నీటి గుంతలు
-మాజీ ఎమ్మెల్యే ఇంటి సమీపంలోనూ అదే పరిస్థితి
ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పేరుకేమో కర్నూలు నగరంలో ఉన్నాం. కానీ గ్రామీణ ప్రాంతం కంటే హీనంగా ఇంటింటి దగ్గర ఒక మురుగునీటి గుంతలతో దుర్వాసన భరించలేక అనారోగ్యాలకు గురవుతున్నా మని చంద్ర మౌళి ,ఈశ్వర్ నగర్, పంచరత్న కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణ పౌర సంక్షేమ సంఘం బృందం ఆ ప్రాంతంలో పర్యటించింది. స్థానిక ప్రజలు టి.నాగలక్ష్మి, జి.నర్సమ్మ, పి.మురళీమోహన్, పి.ఆలంబీ మాట్లాడుతూ రోడ్లు కాలువలు నిర్మించాలని అధికారులకు ప్రజాప్రతితులకు అర్జీలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా మా కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఇళ్ళ ముందు మురుగు నీరు నిలిచి దోమల దుర్వాసనతో పిల్లలు పెద్దలు అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఇంటి సమీపంలో తమ కాలనీలున్నప్పటికీ ఏ అధికారి మా కాలనీ అభివృద్ధి గురించి స్పందించలేదన్నారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఇరిగినేని పుల్లారెడ్డి మాట్లాడుతూ రోడ్లపైనరోడ్లు, రోడ్లపక్కన రోడ్లు, అవసరం లేని చోట కాలువలు రోడ్లు నిర్మిస్తున్నారన్నారు. బాగున్న రోడ్లు కాలువలను కూలగొట్టి కొత్తవి నిర్మించడం పై ఉన్న శ్రద్ధ నడవడానికి అవకాశం లేని కాలనీలలో రోడ్లు వేయాలనే స్పృహ పాలకవర్గానికి అధికారులకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతిథులు స్పందించలేదని, ప్రస్తుత ప్రజా ప్రతినిధులైనా స్పందించి రోడ్లు కాలువలు నిర్మించాలని కోరారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే స్థానిక ప్రజలతో కలిసి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ పర్యటనలో ఎండి.యూనూస్, సివి. వర్మ, ఈ లక్ష్మణగౌడు, కె.రమేష్, ఎం.వెంకటేశ్వర్లు, ఎన్.చంద్రమ్మ, ఎం .నారాయణ, రామచంద్రుడు, ఆచారి సరస్వతి, రామాంజనేయులు పాల్గొన్నారు.

జనం లేని బస్సుయాత్ర సభ

జనం లేక విలవిల బోయిన బహిరంగ సభ -సభనిండా ఖాళీ కుర్చీలే దర్శనం
నాయకుల ఊకదంపుడు ఉపన్యాసాలు
ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా బిజెపి శుక్రవారం కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన అటల్ – మోదీ సుపరిపాలన బస్సుయాత్ర తస్సు మంది. శుక్రవారం సాయంత్రం కర్నూలు నగరంలో మొదటగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి కూటమి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులతో, నాయకులతో కలిసి కర్నూలు నగరంలోని ధర్నా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన మాజీ ప్రధానమంత్రి వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం కర్నూలు నగరంలోని ఎగ్జిబిషన్ మున్సిపాలిటీ గ్రౌండ్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు హాజరయ్యారు. బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున జన సమీకరణ చేస్తున్నట్లు ప్రచారం జరిగినప్పటికీ, ఆచరణలో సభ జనం లేక వెలవెల పోయింది. సభ ఆద్యంతం ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. వచ్చిన అతి కొద్ది

ఆద్యంతం సభనిండా ఖాళీ కుర్చీలే దర్శనం

జనం కూడా మధ్యలోనే సభ నుంచి నిష్క్రమించారు. జనం లేని సభ వేదికపై నాయకులు ఉపన్యాసాలను కొనసాగించారు. విసిగిపోయిన జనాన్ని నాయకులు ఎంత వారించినా ఏమాత్రం వినిపించుకోకుండా తుర్రుమన్నారు. జనం లేకుండా కేవలం కుర్చీలకే నాయకుల ప్రసంగం పరిమితమయ్యింది.

పేదలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : క్రిస్మస్ పండగ పురస్కరించుకొని నిఖిలేష్ ఎడ్యుకేషనల్ అకాడమీ వ్యవస్థాపకులు టి.మద్దిలేటి సతీమణి ఎన్.ఇందిరమ్మ జన్మదినాన్ని పురస్కరించుకొని పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. శుక్రవారం కోల్స్ కళాశాలలో ఎన్.ఇందిరమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ బండెల రాజు బైబిల్ మిషన్ ఎఒ గుంటూరు, ఎస్‌టిబిసి కళాశాల కరస్పాండెంట్ సజీవరాజు, జి .సోఫియా సుగుణమ్మ తదితరులు ఎన్. ఇందిరమ్మ జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జీవితాంతం వరకు ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకుంటూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, పేదలసేవలో

తరించాలని ఏసుప్రభువును వేడుకున్నారు. అనంతరం క్యాండిల్ లైటింగ్ కార్యక్రమం నిర్వహించారు. తదుపరి పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించండి:ఎస్ టి యు

ప్రజాశక్తి- పత్తికొండ : పత్తికొండ పట్టణంలో ఎస్‌టియు ప్రాంతీయ కార్యాలయంలో ఎస్‌టియు మండల అధ్యక్షుడు ఆవుల నాగరాజు అధ్యక్షతన ఎస్‌టియు మండల కార్యవర్గ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి మారుతి మాట్లాడారు. పదవ తరగతి 100 రోజుల ప్రణాళిక ఒత్తిడితో కూడుకొని ఉన్నదని, టీచర్లు సెలవు దినాల్లో పనిచేయడం వల్ల పిల్లలకు, ఉపాధ్యాయులకు మానసిక ఒత్తిడి పెరిగి వారిలో ప్రతికూల

ప్రభావం ఏర్పడుతుందన్నారు. యాక్షన్ ప్లాన్‌లో సెలవులు మినహాయించి ఉపాధ్యాయులపై మానసిక ఒత్తిడిని తగ్గించాలన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులపై ఒత్తిడి తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెండో శనివారం ,ఆదివారం ,సంక్రాంతి సెలవులు రోజులలో కూడా ఉపాధ్యాయులతో పని చేయించడం చాలా దారుణం అన్నారు. సెలవులను మినహాయించి యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఎస్‌టియు మండల ఆర్థిక కార్యదర్శి మండ్లవెంకటేశ్వర్లు ,జిల్లా కౌన్సిలర్లు చంద్రశేఖర్ రెడ్డి, బలరాం ,చంద్రశేఖర్, హుస్సేన్ , ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రజల వినతులు స్వీకరించిన కోడుమూరు ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి తన నివాసంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యక్షంగా అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్‌లోనే మాట్లాడి కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం అందించారు. మరికొన్ని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.

జిల్లాస్థాయి సైన్స్, కౌశల్ పోస్టర్‌లో రెండో బహుమతి

-విద్యార్థికి హెచ్ఎం అభినందన

ప్రజాశక్తి-కోడుమూరు

కోడుమూరు పట్టణంలోని స్థానిక జివిఆర్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విక్రమ్ ఎనిమిదో తరగతి సి సెక్షన్ విద్యార్థికి జిల్లాస్థాయి సైన్స్, కౌశల్ పోస్టర్‌లో జిల్లా స్థాయి 2వ ప్రైజు సాధించినందున విద్యార్థి తో పాటు భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రుడు, ఉపాధ్యాయబందం, నాన్ టీచింగ్

సిబ్బంది అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ రెండో స్థాయి బహుమతి తెచ్చుకున్న విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులందరూ అన్ని రంగాలలోనూ తమ ప్రతిభను చూపించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు సూచించారు.

స్వామిత్వ పథకం సకాలంలో పూర్తి చేయాలి

డిఎల్‌డిఒ రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ డివిజనల్ పరిధిలోని స్వామిత్వకు తొలి ,రెండో దశ కు ఎంపికైన గ్రామాలలో స్వామిత్వ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని పత్తికొండ డిఎల్‌డిఒ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పత్తికొండ పట్టణంలోని డివిజనల్ మండల అభివృద్ధి కార్యాలయంలో ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఆయన మాటల్లో... గ్రామ కంఠంలో ఇల్లు స్థలాలు ఇతరులకు విక్రయించి రిజిస్ట్రేషన్ చేసే హక్కు ఇప్పటివరకు లేదు. స్వామిత్వ సర్వేలో ఇచ్చే యాజమాన్య ఆకుపత్రాలతో రిజిస్టర్ కార్యాలయంలో రిజిస్టర్ చేసుకునే అవకాశం ఉంటుంది. మండలాలలో 2024-25 సంవత్సరంలోని హౌస్ టాక్స్ పాత బకాయిలను ఆన్‌లైన్ చెల్లించాలని అన్నారు. ఆఫ్ లైన్ ఎలాంటి లావాదేవీలు జరగకూడదన్నారు. ఈ ఏడాది హౌస్‌టాక్స్, ట్రేడ్‌లైసెన్స్ డిసెంబర్ 31 లోపు ఫీజు చెల్లించాలన్నారు. ప్రతి ఇంటికి క్యూఆర్ కోడ్ ఉంటుందని అన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఆయా శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు.

అందరి ఆరోగ్యమే ఆయుష్మాన్ భారత్ లక్ష్యం

ప్రజాశక్తి పత్తికొండ

సమాజంలో ప్రతి ఒక్కరిని ఆరోగ్యంగా ఉంచేందుకు ఆయుష్మాన్ భారత్- ప్రధానమంత్రి జన్‌ఆరోగ్య యోజన పథకం ఎంతో దోహదపడుతుందని వైద్యులు కులశేఖర్, సత్యనారాయణరెడ్డి, ప్యానల్ లాయర్ సూరజ్ నబీలు అన్నారు. శుక్రవారం కర్నూలు జిల్లా పత్తికొండ ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు, పతికొండ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు జడ్జి జోష్నాదేవి సూచనల మేరకు ఆసుపత్రిలో రోగులకు ఆయుష్మాన్ భారత్ ఆవశ్యకత, ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన ప్రయోజనాలపై న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా అవగాహన కల్పించారు. ఆసుపత్రిలో రోగులకు అందించే సేవలు, చిన్నారుల ఆరోగ్యం వైద్య సేవలపై శ్రద్ధ, టెలి మేడిసన్ ద్వారా అందే సేవలు, ఆరోగ్య సేవల పథకాలు ఎలా నమోదు చేసుకోవాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మణిదీప్, నర్సింగ్ వైద్య విద్యార్థులు, లోకదాలత్ క్లర్క్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఉషు పోటీలలో జెఎంజె స్కూల్ కు పతకాలు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఈనెల 8, 9 తేదీలలో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా పోటీలలో జెఎంజె స్కూల్ విద్యార్థినీలు 8 పతకాలను సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ఎల్జిబెత్ మాట్లాడుతూ విద్యార్థినీలను అభినందించారు. ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి పోటీలలో తమ స్కూల్ విద్యార్థినీలు పతకాలు సాధించడం గర్వంగా ఉందన్నారు. తమ విద్యార్థులు చదువుతో పాటు ఉషు మార్షల్ ఆర్ట్స్ క్రీడను నేర్చుకుంటున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థినీలకు పతకాలను , సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు.

గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు

గోల్డ్ మెడల్ పి.గౌతమి, సిల్వర్ మెడల్, జి.కోమలి, ఎస్.వైష్ణవి, బ్రాంజ్ మెడల్, ఎస్.దేవమణి, వై.మణి, వై.ప్రవళిక ఎం.మేఘన, పి.బ్లేస్సి, జిల్లా ఉషు సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు ఉన్నారు.

జాబ్ స్కిల్స్ పై అవగాహన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని బి క్యాంప్ ప్రభుత్వ వొకేషనల్ జూనియర్ కళాశాలలో జాబ్‌స్కిల్స్‌పై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన చరణ్ టెక్నాలజీ సిఇఒ నాగరాజు విద్యార్థులకు ప్రేరణనిచ్చే విధంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. నాగస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మారుమూల ప్రాంతం వెలుగోడుకు చెందిన నాగరాజు ఆర్థిక ఇబ్బందులు, అనేక ప్రతికూల పరిస్థితులను ఎదిరిస్తూ డిప్లొమా ఇన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, తాను నిర్ణయించుకున్న సిఇఒ లక్ష్యాన్ని చేరుకున్నట్టు తెలిపారు. చిప్‌డిజైనింగ్ టెక్నాలజీలో ప్రావీణ్యం సాధించిన ఆయన, హైదరాబాద్‌లో 'చరణ్ టెక్నాలజీ' పేరుతో స్వంత కంపెనీ స్థాపించి, ప్రస్తుతం పది మందికి పైగా ఉపాధి కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యస్ నాగ స్వామి నాయక్ , లెక్చరర్స్ కృష్ణ మోహన్, పార్థసారథి పటేల్ , నాన్ టీచింగ్ సిబ్బంది మద్దిలేటి తదితరులు నాగరాజు ఘనంగా సన్మానించారు.